# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 30 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 268 పేజీలు 08 వెల : 6/-


## సైనిక బలగాలకు సంపూర్ణ స్వేచ్ఛ

- పహల్గాంపై కీలక భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్, ఎన్ఎస్ఎ, సిడిఎస్, త్రివిధ దళాల చీఫ్‌లు
- హాజరు నేడూ వరుస భేటీలు సిసిఎస్‌తో పాటు మోడీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీ



**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్ర దాడికి స్పందనపై సాయుధ దళాలకు 'పూర్తి స్వేచ్ఛ'ఇచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వెల్లడించారు. స్పందించే తీరు, లక్షాలు, సమయం వారే నిర్ణయించుకుంటారని ప్ర ధాని తెలిపారు. ఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఉగ్రవాదం అంతు చూడాలన్నది దేశం దృఢసంకల్పం అ ని మోడీ ఉద్ఘాటించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రత సలహాదారు (ఎన్ఎస్ఎ) అజి త్ దోవల్, త్రివిధ దళాల అధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సాయుధ దళాల సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని ప్రధాని మోడీ తెలియజేశారు. 'దేశ స్పందన విధాన్ని, లక్ష్యాలను, సమయాన్ని నిర్ణయించుకునే సంపూర్ణ స్వేచ్ఛ సైన్యానికి ఉంది' అని మోడీ చెప్పినట్లు ఆ వర్గాలు తెలిపాయి. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకార చర్యలకు మార్గాల గురించి ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో ఈ సమావే శం చోటు చేసుకుంది. దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను, వారి ప్రోత్సాహకులను 'భూమి చివరి వరకు'వెంటాడతామని, 'వారు ఊహించలేనంతగా' కఠినంగా శిక్షిస్తామని మోడీ శపథం చేశారు. మరో వైపు బుధ వా రం నాడు కీలక భేటీలు జరగనున్నాయి. వీటిలో సిసిఎస్‌తోపాటు ప్ర ధాని మోడీ నేతృత్వంలోని రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ స మావేశం కానుంది. వీటిల్లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్న ట్లు తెలుస్తోంది. సిసిఎస్‌లో ఐదుగురు సభ్యులతోపాటు రవాణా, ఆరో గ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉ న్నారు. ఈ కీలక భేటీలు జరిగే ఒక రోజు ముందు ప్రధాని మోడీ త్రివిధ దళాదుపతులతో సమావేశం కావ డం ప్రాధాన్యత సంతరించుకుంది. కశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక ప్రదేశం పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులను ఉగ్రవాదులు ఈ నెల 22న కాల్చిచంపిన విషయం విదితమే, ఆ ప్రాంతంలో సుదీర్ఘ కాలంలో పౌరులపై ఆ పైశాచిక దాడి దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలను రగిల్చింది. దాడి కారకులపైన, వారి ప్రోత్సాహకులపైన ప్రతీకార చర్యల కోసం డిమాండ్లు వెల్లువెత్తాయి. ప్రధాని మోడీ కరాఖండి ప్రకటనలు, జాతీయ భద్రతపై ఏమాత్రం వెనుకాడేది లేదన్న ప్రభుత్వ దృఢచిత్తం

మిగతా 7లో..

## మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అతిథుల బసకు కట్టుదిట్టమైన భద్రత
- విభాగాల వారీగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఎలాంటి లోటు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అందాల పోటీల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పర్యాటక శాఖ, పోలీస్, ఇతర విభాగాలపై మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. మిస్‌వరల్డ్ పోటీల ఏర్పాట్ల వివరాలను అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న శాఖల మధ్య సమన్వయం, తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టులు, అతిథులు బస చేసే హౌటళ్లతోపాటు పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈవెంట్‌కు వచ్చే అతిథులు తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతా లను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నర్సెందర్‌రెడ్డి, డీజీపీ జితెందర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్‌రంజన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మే 7 నుంచి 31 వరకు :** మే 7 నుంచి 31వరకు హైదరాబాద్‌లో నిర్వ హించనున్న ఈ పోటీల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యా టక అందాలను ప్రపంచానికి తెలియ జేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించింది. దేశ, విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు తరలిరాను న్నారు. మే 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో పోటీలు ప్రారంభమవుతాయి. మే 12న బుద్ధవనంలో పోటీదారులతో అధ్యా త్మిక పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హైదరాబాద్ లో హెరిటేజ్ వాక్‌లు నిర్వహించనున్నారు.

## దేశచరిత్రలోనే అతిపెద్ద తప్పిదం



**కాళేశ్వరం నిర్మాణంపై ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పిందదే**

**బీఆర్ఎస్ నిర్లక్ష్యమే దెబ్బతీసింది : మంత్రి ఉత్తమ్ విమర్శ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశ చరిత్రలోనే మానవ కట్టడాల్లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతిపెద్ద తప్పిదం కాళేశ్వరం నిర్మాణానిదేనని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రెండ్రోజుల క్రితం వచ్చిన ఎన్డీఎస్ఏ నివేదిక అదే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. దేశంలోనేగాక ప్రపంచంలోనే సాగునీటి ప్రాజెక్టులపై కనీస ప్రమాణాలు పాటించలేదని నివేదికలో ఉందని వ్యాఖ్యానించారు. రూ. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతల నిర్లక్ష్యమే కాళేశ్వరాన్ని దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఈఎన్సీ జి అనిల్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్డీఎస్ఏ నివేదికపై పవర్‌పా యింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో లోపాలు ఉన్నట్టు ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. 'ఎన్డీఎస్ఏ ఎవరు..? నివేదిక ఇవ్వడానికి ' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టును కనీసం భూసార పరీక్షలు చేయకుండా, సాంకేతిక అంశాలను పట్టించుకోకుం డానే నిర్మించారని ఆరోపించారు. లంచాల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచుకుంటూ పోయారని చెప్పారు. రూ. 80 వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే, ఇప్పటికే రూ. లక్ష కోట్లు దాటిపో యిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం కార్పొరేషన్ల పేర తెచ్చిన అప్పులకు ఏడాదికి రూ.16 వేల కోట్లు వడ్డీ కడుతున్నామని వివరిం చారు. 'ఆయా పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణా లు తీసుకున్నారు.. అధిక శాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తెచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రా జెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలి పోయింది. ఎన్డీఎస్ఏ అనేది పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు బీఆర్ఎస్ ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతను పర్యవేక్షించేది ఎన్డీఎస్ఏ అత్యున్నత బోర్డే. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తు న్నది. ఆయా అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో

మిగతా 7లో..

## పవన్ కళ్యాణ్ రాజకీయాలు బంద్ చేసి సినిమా తీసుకో..

- పవన్ కళ్యాణ్ రాజకీయాలు సినిమాలలో రంగులు పూసుకుని స్టెప్పులు వేసేటివి కావు
- భారతదేశ నిర్మాణంలో ముఖ్య పాత్ర కలిగి ఉన్న 140 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రను చదువుకో?
- కాంగ్రెస్ వాళ్లకు పాకిస్తాన్‌పై ప్రేమ ఉంటే భారత్‌ను వదిలిపెట్టి వెళ్ళండి అని వ్యాఖ్యానిస్తావా?
- కేంద్రంలోని బిజీపి (ఎన్‌డిఏ) కూటమికి మద్దతు ఇస్తున్న మీరు లౌకికవాదులా.. మతవాదుల స్పష్టం చేయండి?
- ఏపీ ప్రజలే తేలుస్తారు నీ సినిమా రంగులను?
- సినిమాలలో దుస్తులు మార్చినట్లు కాదు రాజకీయాలంటే? తస్మాత్ జాగ్రత్త
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన భువనగిరి ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి
- టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామ్యూల్



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి

భూతల స్వర్గంగా, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పర్యాటకులు భావించే జమ్ము కాశ్మీర్ లో కనువిందు చేసే మంచు కొండల్లో ప్రయాణం, ఎత్తైన కొండలు, పచ్చని పర్వతాలు, పచ్చిక బయళ్ళు మధ్య ఆహ్లాదాన్ని పంచుతున్న పర్యటకులకు జమ్ము కాశ్మీర్ స్వర్గధామాన్ని తలపింప చేస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన నిర్వహించిన పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ క్రియాశీల కార్యకర్తల సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా టైమ్స్ ఆఫ్ వార్తతో కలిసి పవన్ కళ్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో రాణించి ఆంధ్రరాజకీయాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారన్నారు. నేటి రోజులలో సినిమా లలో నటిస్తున్న నటులు రాజకీయాలలో రాణించాలంటే సినిమాలలో ముఖాలకు రంగులు వేసుకొని స్టంట్‌లు చేసినట్లు కాదని భువనగిరి ఎంపీ తెలిపారు. 140 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రను ఒకసారి తెలుసుకోవాలని అనంతరమే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే ధైర్యం చేయాలని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీతో పాటు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు హెచ్చరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణంలో, అభివృద్ధి పథంలో తీసుకొని పోయిన విషయాన్ని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని ఎంపీ హితవు పలికారు. మీ కూటమి ప్రభుత్వం గత రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా చేసిన అభివృద్ధిని దేశ ప్రజలకు చేసేది మరిచి, మతసంఘర్షణలను సృష్టించడం, రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలను ఆయనచడం కాదని ఆయన వివరించారు. ఆర్ఎస్ఎస్ మద్దతుతో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ హాయంలో జమ్ము కాశ్మీర్లో 20 మార్చ్ 2000 సంవత్సరంలో చిట్టి సింగాపురం గ్రామంలో ఉగ్రవాదులు 35 మంది సిక్కులను హత్య చేశారని అదేవిధంగా 2023లో బిర్యానీ జిల్లా శివ కోరి నుండి కర్తలకు వెళుతున్న ప్రయాణికుల బస్సు పై ఉగ్రవాదులు దాడి చేయడంతో పదిమంది మృతిచెందగా 33 మంది గాయాల పాలయ్యారని. 18 సెప్టెంబర్ 2016లో భారత సైనిక స్థావరాలపై ఉగ్రవాదులు చేసిన దాడులు 19 మరణించారని, అదేవిధంగా అది జూలై 2017లో అమర్నాథ్ యాత్ర పాల్గొన్న భక్తులపై ఉగ్రవాదులు దాడి చేయగా ఎనిమిది మంది మృతి చెందారని, అదేవిధంగా 14 ఫిబ్రవరి 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్ పై జరిగిన సూసైడ్ బాంబర్ దాడిలో 40 మంది భారత సైనికులు మృతి చెందారని భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. అయితే ఈ సంఘటనలో

మిగతా 7లో..

## కాంగ్రెస్‌వన్నీ పాకిస్తాన్ ఆలోచనలే

- ఎక్స్‌లో ప్రధానిమోడీని ఘోరంగా అవమానించారు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పాకిస్తాన్ ఆ లోచనల ప్రకారమే దేశంలో కాం గ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రె స్ పార్టీ బాధ్యతను రాహుల్ గాంధీ మరిచిపోయారని, ప్రధాని మోడీపై విమర్శలు చే యడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తా రు. మోడీ తల లేని ఫొటోను కాంగ్రెస్ సోష ల్ మీడియా ట్విట్టర్ పెట్టి అవమానించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవా రం ఆయన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రధా ని ఫోటో మార్ఫింగ్ చేయడంపై బిజెపి ఢిల్లీలో ఫిర్యాదు చేసిందని తెలిపా రు. కాంగ్రెస్ సోషల్ మీడియా బృందంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీని కించపరిచేలా సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ పోస్టులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ట్విట్టర్ ఖాతా నుంచి తల లేని నేత ఫొటోను గాయబ్ అనే స్లోగన్‌తో పోస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ నేషనల్ కాం గ్రెస్ కాదు, లష్కరే పాకిస్తాన్ కాంగ్రెస్ అంటూ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. తల తీసే విధానం ఉగ్రవాదుల్లోనే ఉంటుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



TIMES OF VARTHA (30-04-2025)MADKA_times of varha main (13-2).qxd 4/30/2025 6:17 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## డంపింగ్ యార్డును పరిశీలించిన ఎమ్మెల్యే.

### డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం పట్ల ఆగ్రహం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని పాండు ఫారం వద్ద డంపింగ్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదం పట్ల ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం డంపింగ్ యార్డును ఆకస్మికంగా పరిశీలించారు.చెత్తను బయో మైనింగ్ చేసే పరికరాలను పరి శీలించారు. ప్రతి రోజు డంపింగ్ యార్డు కు వచ్చే చెత్త ,దానిని కంపోస్టుగా మార్చే విధానం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే అడిగిన పలు విషయాలపై మున్సిపల్ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చెత్త బయో మైనింగ్ వ్యవహారం దుమారం రేపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు స్పష్టమైన అవగాహన లేకుండా పని చేయడం సరి కాదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కమిషనర్ వెంకట్ నారాయణ ను ఆదేశించారు.బయో మైనింగ్ కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ అధికారులు,నాయకులు ఉన్నారు.

## కల్లుర్కిలో టిప్పర్లను అపి నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం సిద్దాపూర్,కల్దుర్కి కూలీలు మంగళవారం ఇసుక టిప్పర్లను ఆపి నిరసన వ్యక్తం చేశారు. వారంలో 3 రోజులు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు అధికారులు అనుమతులు ఇచ్చారు.ఇటీవల ట్రాక్టర్లకు కాకుండా టిప్పర్లను అనుమతించడంతో సిద్దాపూర్, కల్దుర్కి గ్రామస్థులు అడ్డుకొని నిరసన తెలిపారు.టిప్పర్లకు అనుమతులు ఇవ్వడం వలన కూలీలు తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## కాలికుంటు వ్యాధి సామూలంగా ప్రారదోలాలంటే టీకాలు తప్పని సరి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



గాలికుంటు వ్యాధి సమూలంగా ప్రారతోలంటే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతి పశువుకు తప్పనిసరి పశువులు కలిగిన రైతులు వేయించాలని పశు వైద్యులు, డాక్టర్ కిరణ్ దేశ్ పాండే ,డాక్టర్ ఉమామ సహెర్ అన్నారు. మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలో పశు వులకి గాలికుంటు నివారనటికాలు 396 పశువులకు వేశారు. ఈ సందర్భముగా పశువులు కలిగిన రైతులకు విషయం తెలియజేశారు. కార్యక్రమంలో పశు వైద్యడాక్టర్ల తోపాటు టి. వినిత వియల్ ఓ, ఆర్ కల్యాణి జెవిఓ, అహ్మద్ పాషా వి ఎ,గంగాధర్, కల్యాణి, శ్యామల, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహం, సేవ రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యాలు

### రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు బీరెల్లి విజయ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజానికి ఉత్తమ సేవలు అందించడమే రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యం అని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయ రావు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రామలో పర్యాటక ప్రదేశాలు పర్యటనలు రోటరీ అంతర్జాతీయ సంస్థ లక్ష్యాలలో ఉన్న స్నేహ సంబంధాలు పెంపొందించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ మనాలి, రోటరీ జిల్లా 3070 (హిమాచల్ ప్రదేశ్ శీతల ప్రదేశం) అధ్యక్షుడు ఆల్కా చౌహాన్, వారి సభ్యులను కలుసుకొని ఫ్లాగ్ ఎక్స్చేంజ్ చేసుకున్నారు. తదనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ఇరు క్లబ్బులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా చర్చించుకున్నారు. ఈ సమావేశంలో బెరెల్లి పద్మ, కే. వెంకటేశ్వర రావు, కే. వసుధ, బి. సంజీవ రావు, బి. హరిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూభారతిపై అవగాహన..

### భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం...

### అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాల్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఏ విధంగా చూసినా ఇది రైతులకు వారి భూ సమస్యల పరి ష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించేలా అన్ని అంశాలను పొందుపర్చారని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తొలి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 మంది చొప్పున నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్లను నిర్మించుకునేలా వారికి తోడ్పాటును అందిం చాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నామమాత్రపు రుసుముతో ఇసుక సరఫరా అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. ధరణి వల్ల పరిష్కారం కాని అనేక భూ సంబంధిత సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం జరిగేలా ప్రభుత్వం ఈ నూతన చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ధరణిలో ఉన్న భూముల రికార్డులను భూభారతిలో నమోదు చేస్తారని అన్నారు. భూమి వివరాలు ఏమైనా తప్పుగా నమోదైతే, భూ భారతి చట్టం అమలులోకి వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మే, జూన్ నెలల్లో నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అన్ని రెవెన్యూ గ్రామాలలో అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, భూ సమస్యలు కలిగిన రైతులు ఈ సదస్సులలో దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ లు తమతమ స్థాయిలో విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు చేస్తార న్నారు. వీటిపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని వివరించారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలోనే భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. భూమి వివరాలు, హద్దులను స్పష్టంగా సూచించేలా భూ పటం (సర్వే మ్యాప్)ను పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారన్నారు. భూమి హక్కుల రికార్డులు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునే విధానం ఉండేదని, ప్రస్తుత భూ భారతి చట్టంలో హక్కుల రికార్డు పారదర్శకంగా ఉంటుందన్నారు. ఎవరైనా సర్టిఫైడ్ కాపీలు కావాలంటే భూ భారతిలోని ఫారంలో రూ.10 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, తహశీల్దార్ సర్టిఫైడ్ కాపీలు జారీ చేస్తారని సూచించారు. గ్రామ పహానీ, ప్రభుత్వ భూము ల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రభు త్వం నిర్వహిస్తుందని, భూమి హక్కుల రికార్డుల్లోని వివరాలను ఈ రికార్డులో ఆన్ లైన్ ద్వారా పొందుపరుస్తారని తెలిపారు. మ్యుటేషన్ చేసిన ప్రతిసారి ఆన్లైన్ లో గ్రామ లెక్కల్లో మార్పులు జరుగుతాయని, ప్రతి సంవత్సరం డిసెంబరు 31వ తేదీన గ్రామ రెవెన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరుస్తారని అన్నారు.ప్రతి సంవత్సరం రిజిస్టర్ల వివరాల అప్ డేట్, నిర్వహణ వల్ల భూముల వివరాలు పక్కాగా ఉంటాయని తెలిపారు.ధరణి అమలైన తర్వాత గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి ప్రస్తుతం భూభారతి తో మళ్లీ రికార్డుల నిర్వహణ జరుగుతుందని వివరించారు. మ్యుటే షన్, రిజిస్ట్రేషన్ లలో అధికారులు ఎవరైనా కావాలని తప్పిదా లకు పాల్పడితే, అలాంటి వారిపై కేసులు నమోదు చేసేలా భూభారతి చట్టంలో నిబంధనలు పొందుపర్చారని, తద్వారా పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసు కున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదా రులకు ఎమ్మెల్యే, సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహ సీల్దార్ లు విఠల్, శశిభూషన్, ఏసీపీ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## కార్మికులందరికీ మేడే రోజు సెలవు ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అన్ని రంగాల కార్మికులకు మేడే రోజు సెలవు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమీషనర్ శ్రావణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులందరికీ మేడే పండగ రోజన్నారు. అందువల్ల ప్రపంచ వ్యాప్తంగా మేడే సెలవు రోజుగా పరిగణించబడుతుందన్నారు. కానీ మేడే సెలవు రోజును పెయిడ్ హాలిడేగా కేంద్ర ప్రభుత్వం మార్చిందన్నారు. దీంతో మేడే రోజు సెలవు ఉండదని, ఐతే పనిచేసిన కార్మికులకు అదనపు వేతనం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కానీ ఏ యాజమాన్యం కార్మికులకు అదనపు వేతనం ఇవ్వడం లేదన్నారు. అదే సమయంలో కార్మికుడు మేడే సెలవును కోల్పోతున్నాడన్నారు. కార్మికులను సంఘటితం కాకుండా, వారు పోరాట స్ఫూర్తికి దూరంగా నెట్టవేయడానికి, మేడే జరుపుకోకుండా మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికలోకం తిప్పికొట్టాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. జిల్లాలోని కార్మికులు మేడే రోజు సెలవు తీసుకోవాలని, అనివార్యంగా పనిచేస్తే యాజమాన్యాన్ని అదనపు వేతనం అడగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు పి. సాయన్న, ఇంతియాజ్, ధర్మపురి, కిషన్, గంగన్న, లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గంగాధర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు హై పవర్ వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయం

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కోలిండియాకు చెందిన బొగ్గు పరిశ్రమలు జేబీసీసీఐ లో తీసుకున్న నిర్ణయం మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేస్తుండగా, లాభాలతో నడుస్తున్న సింగరేణిలో మాత్రం కుంటి సాకులు చెప్పి, హై పవర్ వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయమని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని ఏరియా జీఎం కార్యాలయం, ఏరియా సివిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ డిజిఎం రాము నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో అన్ని విభాగాలలో సుమారు 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఔట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని, వారికి చట్టబద్ధమైన వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో, కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారని ఆరోపించారు. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులను, సౌకర్యాలను అమలు చేయకుండా, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బంది పెడు తున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం వెంటనే కృషి చేయాలని కోరారు. జెబిసిసిఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలను 2013 నుండి అమలు చేయవలసి ఉండగా, సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని ఆరోపించారు. సింగరేణితో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారు దళిత, గిరిజన, మైనార్టీ, నిరుపేదలని, వారి శ్రమకు తగ్గ వేతనం లభించకపోవడంతో లక్షలాది రూపాయల కష్టార్జితం కోల్పోయి, ఇబ్బందులను అనుభవిస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, ఎందుకు సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికీ సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి చొరవ చూపలేదని ఆరోపించారు. ఈ మేడే సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల వేతనాలను, చట్టబద్ధ హక్కులను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘాల ప్రతినిధులు ఐఎఫ్టియు నాయకులు ఎండి జాఫర్, పి మహేశ్వరి, ఆర్ అజయ్, ఎస్ కనకయ్య, ఎస్ భూమయ్య, వెంకట స్వామి, గణేష్, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఠాకూర్ మణిరాం సింగ్, నాయకులు ఎండి సుల్తాన్, రాజేందర్ లు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలోని గంగస్థాన్ ఫేస్ 1లో జరుగుతున్నా భూగర్భ మురుగునీటి జలాల పనులను, మురుగు నీటి శుద్ధికరణ కర్మాగారాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి ఇందూర్ కార్పొరేషన్ కు అమృత్ -2 కింద ఇందూర్ నగరానికి భూగర్భ మురుగు నీటి జలాల అభివృద్ధి, వాటర్ వర్క్స్ పనులకు సుమారు 400 కోట్లు విడుదల కావడం జరిగిందన్నారు. భూగర్భ మురుగు నీటి జలాల పనులలో భాగంగా నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. నగరంలో భూగర్భ మురుగు నీటి జలాల పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ, పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అర్బన్ నియోజకవర్గంలో రాబోయే ఏడాదిన్నర కాలంలో ప్రతి ఇంటికి డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చి నగరంలో డ్రైనేజీ సమస్య తీరుస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నగేష్ రెడ్డి, సాయి చంద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ , బీజేపీ కంటేశ్వర్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు సాయి ప్రవీణ్, మఠం పవన్, ఆనంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-04-2025


# వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం
రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయి. అధికారంలోకి రావడానికి లక్షల అబద్దాలు ప్రచారం చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చక పోగా గత ప్రభుత్వాలను దూషిస్తున్నారు.ఎన్నికలకు ముందు రైతుల కొరకు అని చెప్పి రైతు భరోసా పథకం పేరిట వ్యవసాయ కూలీలకు పన్నెండు వేల రూపాయలు ఇస్తామని బూటకపు మాటలు చెప్పి ఇంతవరకు వ్యవసాయ కూలీలను గుర్తించనే లేదు.రాష్ట్రంలో ఇల్లు లేని పేద ప్రజల కొరకని ఇండ్లు నిర్మించి ఇస్తామని అధికార ఆరాటం కోసం ఇందిరమ్మ పేరిట ఇందిరమ్మ ఇల్లు అని ఒక నెరవేర్చని పథకాన్ని సృష్టించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో యే ఒక్క నిరుపేదకు కూడా ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదు ఈ పథకం పేరుతో కూడా అధికారంలోకి రావడానికి మాత్రం ఇందిరమ్మ పేరుని వాడుకొని ఇప్పుడు పథకం నెరవేర్చలేక గత ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తూ కాలం



గడుపుతున్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళలను మోసం చేయడానికి మహాలక్ష్మి అని ఒక మహా లక్ష్మి పథకాన్ని సృష్టించి రాష్ట్రంలోని మహిళలకు ప్రతి నెలకు రెండు వేల రూపాయలు ఇస్తామని రాష్ట్రంలోని మహిళలచే ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు కానీ మహిళల అకౌంట్లో మాత్రం ఒక్క పైసా కూడా కాంగ్రెస్ పరిపాలన కాలంలో జమా కాలేదు.రాష్ట్రంలోని యువకులను మోసం చేయడానికి ఉన్నత విద్యను అభ్యసించే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందని ఉన్నత చదువుల కోసం యువన్యాయం పథకాన్ని ప్రారంభించారు కానీ అందులో న్యాయం లేదు రాష్ట్ర యువతకు న్యాయం జరగలేదు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో ఒక స్కూలు నిర్మిస్తామని చెప్పి గతంలో ఉన్న స్కూల్లనే మూసివేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో సిసి రోడ్ల నిర్మాణం కోరకు మంజూరుచేసిన నిధులను ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ నిధులను కేటాయించిందని ప్రజలను నమ్మిస్తూ గొప్పలు చెప్పుకుంటూ పాలన కొనసాగిస్తూన్నారు. ఇదంతా మనకు మళ్లీ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తుకు చేస్తున్నాయి.ప్రజలు గమనిస్తున్నారు రాబోయే ఏ ఎన్నికలోనైనా కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడుతారు ఈ కార్యక్రమంలో రాచకొండ గిరి భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు మునుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం. యువనాయకులు కొప్పు రామకృష్ణ. సంద శ్రీకాంత్. గుండమళ్ళ కిరణ్.మహిళా మండల్ నాయకురాలు చింతకింది ఉషారాణి గారు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయంలో మొదటి తరగతి విద్యార్థుల ప్రవేశం

### స్వాగతించిన విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త






మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళవారం కేంద్రీయ విద్యాలయం లో మొదటి తరగతి లో అడ్మిషన్ పొందిన బాలబాలికలకు ఆహ్వానం పలికి పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ గిఫ్ట్ లను అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సిబిఎస్ విద్యావిధానంలో కేంద్రీయ విద్యాలయంలో విద్యా జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం తో విద్యా జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ వంతు కృషి గా తమ పిల్లల చదువు పై ప్రత్యేక దృష్టి సారించాలి కోరారు. మొదటి తరగతి లో 40 మంది విద్యార్థులకు ప్రవేశం లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రీటా చౌహాన్,క్రాంతి కుమార్, శ్రీలత,గిరిధర్ గోపాల్ శుక్లా, దుర్గా ప్రసాద్,పాషా, తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించడం బరువు కాదు బాధ్యత

### మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ద్విచక్ర వాహరదారులు హెల్మెట్. దరించడం బరువు కాదు బాధ్యత అని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలియశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేనుసారం మాక్లూర్ పోలిస్టేషన్ పరిధిలో హెల్మెట్ ధరించడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ద్విచక్రదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. అనుకోని పరిస్థితులలో ఏదాని ప్రమాదం జరిగితే ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడవచ్చు అని తెలియజేశారు. మైనార్టీ తీరని వారికి వాహనాలు ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వాహన దారులు ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వీరిపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బీసీ డిక్లరేషన్ సభ హామీలను అమలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సభలో తాము అధికారులకు వస్తే ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, ఐదు సంవత్సరాలలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని, అన్ని జిల్లా కేంద్రాలలో బిసి భవనాలు నిర్మిస్తామని, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశాలు కల్పిస్తామని, తదితర అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం న్నర కాలం గడుస్తున్న నేటికీ ఒక హామీని నెరవేర్చిన పాపాన పోలేదని ఆరోపించారు. బీసీ ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బీసీలకు హామీలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బిసి లకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, అంకం సతీష్, షేక్ సల్మాన్ ఖాన్, కీర్తి బిక్షపతి, చెలిమెల అంజన్న, మహిళల నాయకురాలు లలితా ముదిరాజ్, రవి కిరణ్, రాజం లు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందానికి అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డైరెక్టర్ ఎన్ఫోర్స్మెంట్ కమలాసన్ రెడ్డి, అదనపు కమిషనర్ ఖురేష్ నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని అభినందించారు. నిషేధిత గంజా మాదకద్రవ్యాలను గుర్తించి పట్టు బడిన కేసులో మొత్తం 30 కిలోల డ్రై గంజా, ఒక కారు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినందుకు ఈ ప్రశంసలు అందాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్ఫోర్స్ మెంట్ నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ బృందానికి రూ.15,000 నగదు బహుమతిని అందజేసి భవిష్యత్‌లో మరిన్ని కేసులను గుర్తించేందుకు కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వప్నా, ఎస్ఐ రామకుమార్, సిబ్బంది హమీద్, అవినాష్, విష్ణు, సుకన్య, శ్యామ్ సుందర్, సాయి కుమార్ నగదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, ఎస్టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవని, ఎక్స్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు పాల్గొన్నారు.

## జిల్కార్ విజయానంద్‌కు ఉత్తమ వైస్ చైర్మన్‌గా ప్రశంసా పత్రం

### అందచేసిన జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జై కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జై కుమార్ అధికార పర్యటనలో భాగంగా జోన్ 12 సమావేశం హైదరాబాద్ లో ఒక హోటల్ లో నిర్వహించారు. 2025 కార్యక్రమాల వివరాలు, తదిర అంశాలపై సమావేశం జరిగింది. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జై కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ ద్వారా డివిఎస్పి గుప్తా, జాతీయ, జోన్ అధికారులు మనోజ్, వినయ్ మెహతా, ప్రశాంత్, నవీన్ చావ్లా, శ్యాం సుందర్, శ్రీనివాస్, రాధాకృష్ణ, విశాఖ మాశంకర్, మాజెట్టి నవీన్, సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులను పరిశీలించిన నుడా చైర్మన్ కేశ వేణు

### స్మార్ట్ సిటీ కి విస్తృత ప్రయత్నం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను నుడా చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ప్రవీణ్ పరిశీలించారు. నూతన ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ చౌరస్తాతో ఎల్లమ్మగుట్ట చౌరస్తా, ఫులాంగ్, వినాయకనగర్, చౌరస్తా, ఖిలా చౌరస్తా, గోశాల రోడ్, అర్సపల్లి, ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వినాయక్ నగర్, బోధన్ రోడ్, గౌతం నగర్, హైదరాబాద్ బైపాస్ ఏరియాల్లో నీరు నిలిచే ప్రదేశాలను పరిశీలించి వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పెద్ద డ్రెయినేజీలను నిర్మించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషితో స్మార్ట్ సిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వారి ఆధ్వర్యంలో నగరంతోపాటు జిల్లా అభివృద్ధి చెందుతోందని, వీరి ఆధ్వర్యంలో జిల్లా

## మేడే లో పాల్గొని జయప్రదం చేయాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మే ఒకటో తారీకున నిర్వహించే మేడే ఉత్సవ వేడుకల్లో కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహా పిలుపునిచ్చారు.ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవ వేడుకల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...చికాగో నగరంలో పోరాటంలో మరణించిన ముగ్గురు వ్యక్తుల నుండి తెల్ల గుడ్డ తీసుకొని ఎర్రరక్తంలో ముంచి ఎరుపు జెండాను మేడే దినోత్సవ గుర్తుగా చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు 12పని దినాలు ఉ ండగాపోపోరాట ఫలితం ద్వారా ఎనిమిది గంటల పని కార్మికులకు కర్షకులకుహొవడం జరిగిందన్నారు..ఎడపల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, భవన నిర్మాణ కార్మికులు ఆటో డ్రైవర్లు,అసంఘటిత కార్మికులు సిబ్బందిమేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఎడపల్లి మండల కన్వీనర్ జంగం గంగాధర్, స్వామి, ప్రతాప్,వసంత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం మంగల్పహాడ్ గ్రామానికి చెందిన మంగలి దేవిదాస్ (28) అనే యువకుడు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి గ్రామసమీపాన గల ఉన్న తోళ్ళబావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు.సోమవారం, కుటుంబ సభ్యులు, బంధువులు,స్థానిక గ్రామస్తులు మంగలి దేవదాస్ అంత్యక్రియలను నిర్వహించారు.నిరుపేద కుటుంబానికి చెందిన దేవిదాస్ మృతి చెందడం పట్ల గ్రామస్తులు ఆర్థిక చేయూతనిచ్చారు. గ్రామ పెద్దలు, యువకులు కలిసి సుమారు రూ.32,500 నగదును మృతుని భార్య మంగలి లతకు మంగళవారం అందజేశారు మృతి చెందిన దేవి దాస్ కు ఐదు సంవత్సరాల లోపుఒక కుమారుడు ఉన్నారు.దేవి దాస్ మృతి చెందడం,బాధాకర విషయం,తీరనిలోటని గ్రామ పెద్దలు,యువకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డితో పాటుగ్రామ పెద్దలు యువకులు తదితరులున్నారు.

## మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి అవకాశం కల్పించాలి

### గోశిక వినయ్ కుమార్ నేత 11వ వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ నేత



మంత్రివర్గ విస్తరణలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మునుగోడు నియోజక వర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానం కల్పించాలని గోశిక వినయ్ కుమార్ నేత ఒక ప్రకటనలో తెలియజేశారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక పట్టున్న నాయకుడు 12 నియోజకవర్గాలలో 11 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి కృషి ఏనలేనిది భువనగిరి పార్లమెంటు అభ్యర్థిని ఒంటి చేత్తో గెలిపించిన వ్యక్తి ఆపద వస్తే పార్టీలకు అతీతంగా ఆదుకునే వ్యక్తి తన సొంత డబ్బులతో మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు అలాంటి వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తాడు తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా నియోజకవర్గం వెనుకబడి ఉంది అంటే అది మా మునుగోడు నియోజకవర్గం మా నియోజకవర్గ శాసనసభ్యునికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే మా మునుగోడు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని గోశిక వినయ్ కుమార్ నేత అధిష్టానాన్ని కోరడం జరిగింది

TIMES OF VARTHA (30-04-2025)MADKA_times of varha main (13-2).qxd 4/30/2025 6:17 AM Page 4



# ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో పెకిలించాలి..

- ఆసుపత్రి ఎండీ కల్నల్ కమలాకర్
- రాందేవ్ రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉగ్ర దాడికి నిరసనగా శాంతి ర్యాలీ..
- ఏ మతం ఐనా హింసను ప్రోత్సాహించ రాదు.. సీఈఓ డాక్టర్ యోబు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



దేశం, సమాజం లో అన్ని విషయాల మీద స్పందించడం లో రాందేవ్ రావు ఆసుపత్రి ముందంజ లో ఉంటుంది. ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో పెకిలించాలి ఆసుపత్రి ఎండీ కల్నల్ కమలాకర్ పిలుపు ఉగ్రవాదాన్ని దేశం నుండి పార ద్రోలాలని, మానవత్వాన్ని పెంపొందించాలని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ తెలిపారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం లో జరిగిన మరణకాండకు నిరసనగా, ఆ దమనకాండ లో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం గా రాందేవ్ రావు ఆసుపత్రి, కుముదిని దేవి కాలేజ్ అండ్ స్కూల్ అఫ్ నర్సింగ్ సిబ్బంది తమ నిరసన ను శాంతి ర్యాలీ ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో లక్ష్మి కమలాకర్, జాతీయ జండాను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి కమలాకర్, మాట్లాడుతూ మానవత్వ విలువలను, దేశ భక్తి ని అందరు పెంపొందించుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలను ఎవ్వరు పాల్పడకూడదని ఉగ్రవాదులకు చేతులెత్తి వేడుకుంటున్నారు. ఆసుపత్రి ఎండీ కల్నల్ డాక్టర్ కామలాకర్, మాట్లాడుతూ దేశ సైనికులకు, దాని రక్షణ వ్యవస్థకు మరిన్ని విశేష అధికారాలు ఇవ్వాలన్నారు. ఉగ్రవాదం అనేది దేశానికీ హాని చేస్తుందని, శాంతి భద్రతలను భంగం కలిగిస్తుందని డాక్టర్ ఛాయా దేవి అన్నారు. దేశంలో భారతీయులందరు ఒకటే అని, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని శిరీష అంబల్ల అన్నారు. ఏ మతం ఐనా హింసను ప్రోత్సాహించ రాదని సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. 75 అడుగుల జాతీయ జండాను రాందేవ్ రావు ఆసుపత్రి సిబ్బంది, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఉగ్రవాదుల దాడి కి మృతి చెందిన వారి ఫోటో ల ముందు కాండిల్స్ వెలిగించి మౌనం పాటించారు. ఈ ర్యాలీలో డాక్టర్లు, అడ్మిన్ స్టాఫ్, నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు..

## బిసి విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తుండగా, బీసీ విద్యార్థి సంఘం నాయకులను జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూర్ అఖిల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఒక్క స్కాలర్షిప్ సైతం విడుదల చేయలేదని ఆరోపించారు. వెంటనే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును గుర్తించుకొని, ఫీజు తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో విద్యార్థి నాయకులు శ్రావణ్, రాజ్ కుమార్ లు కలరు.

## బాల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా సాయి భోజన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన బాల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా దాతలు బాల శ్రీనివాస్ రెడ్డి, సహ ఉద్యోగి అడ్డూరి సుమలత ఆర్థిక సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఆకలి తో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపు నిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొడ్డున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, పేరం రమేష్, దాతలు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక భరోసాకై ధాన్యం కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం రైతులకు వారి హక్కుల భరోసా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో కల్పిస్తుండగా, ఆర్థిక భరోసాకు ధాన్యం కొనుగోలుతో కల్పిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికి 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 121 కేంద్రాలతో 21143. 040 టన్నుల ధాన్యాన్ని 2395 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 5.73 లక్షల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాల వద్దకు సూచించిన మార్గదర్శకాల ప్రకారం తీసుకుని రావాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, అదేవిధంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా ధాన్యం కొనుగోలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. ప్రకృతి విపత్తులతో రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా, ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలుపుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని తెలిపారు.

## పందిళ్లపల్లికి తొలి ఎరువుల వ్యాగన్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లాకు గత నాలుగు నెలలుగా వ్యాగన్ల ద్వారా నిలిచి పోయిన ఎరువుల సరఫరాఎట్టకేలకు మంగళవారం నుండీ పునః ప్రారంభమైంది. కొరమాండల్ ఇంటర్ నేషనల్ లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం నుండీ తమ గ్రోమోర్ 20/20/0/13 రకం ఎరువుల్ని వ్యాగన్ ద్వారాజిల్లాకు తీసుకు వచ్చింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారులు, ఎరువులు, పురుగుమందుల అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ ఎరువుల కంపెనీలకు చెందిన ఉద్యోగులు పాల్గొని సరఫరాను ప్రారంభించారు. ఐక్యతగా పనిచేస్తున్నహమాలీ సోదరులకు శుభాభినందనలు తెలియ చేసారు. ఇక పై ఖమ్మం, భద్రాద్రి ఉభయ జిల్లాల్లోని రైతులకు ఏ విధమైన ఎరువుల కొరత రాకుండా, నిరంతరం సరఫరా చేస్తామని, గ్రోమోర్ కంపెనీ, జనరల్ మేనేజర్ సజన జిల్లా సప్లై అధికారి ఫణికుమార్ తెలియ చేసారు. తాము కూడాత్వరలో జిల్లాకు ఎరువులు, తీసుకొస్తామని ఇతర కంపెనీ ల ప్రతినిధులు, చెపుతున్నారు..! కొన్ని సాంకేతిక పరమైన అంశాలలో ముందడుగువేయలేక పోవటం వల్ల కొంత ఆలస్యం అయి నప్పటికీసీజన్ ప్రారంభమయ్యే లోగా ఎరువులు తెస్తామని ఆయా కంపెనీల ప్రతినిధులు చెపుతున్నారు.

## పారదర్శకంగా సూపర్వైజర్ క్వార్టర్ల కౌన్సెలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏరియాలోని ఖాళీగా ఉన్న సూపర్వైజర్ క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి సూపర్వైజర్ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు తెలిపారు. మంగళవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్ క్వార్టర్ల కేటాయింపు కొరకు ఏరియాకు 20 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సీనియార్టీ ప్రకారం 8 మంది సూపర్వైజర్ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డివైపిఎం మైత్రేయ బంధు, మేనేజ్మెంట్ ట్రైని ఐఈడి శ్యామ్ లు పాల్గొన్నారు.

## మే డే వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) కార్యాలయంలో మంగళవారం 139వ మేడే దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, చికాగో అమరవీరుల త్యాగంతో ఏర్పడిన ఎర్రజెండా యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు, యూనియన్ కార్యాలయం తోపాటు పలు కార్మిక వాడలో అరుణ ప్రతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆనాడు 8 గంటల పని దినం కోసం చికాగో నగరంలో కార్మికులందరూ సంఘటితమై, యాజమాన్యాలకు, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రదర్శనకారులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని గుర్తు చేశారు. నేడు మనం అనుభవిస్తున్న ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన అమరవీరుల స్ఫూర్తిగా మేడే ను కార్మికులందరూ కలిసి ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెస్ చాంపియన్ షిప్ పోటీలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 4న నిర్వహించు చెస్ చాంపియన్ షిప్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు డి కృష్ణ చైతన్య ఆచార్యులు మంగళవారం ప్రకటనలో కోరారు. ఆదివారం పట్టణంలోని బురద గూడెం లోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో అండర్- 7,9,15 బాలబాలికలకు రాష్ట్ర పోటీలకు ఎంపిక తోపాటు చెస్ చాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులు మే 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు తమ ఎంట్రీలను మే 3 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ కు చీఫ్ ఆర్బిటార్ గా అంబాల కల్పన వ్యవహరిస్తారని, టోర్నమెంట్ స్విస్, లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు కే కుమార్, మేంద్రపు రవీందర్, సెల్ నెంబర్ 8978146456 లను సంప్రదించాలని సూచించారు.

## 22 ప్యాకేజీకి నిధులు కేటాయించండి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందించే ప్రాణహిత చేవెళ్ల 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించాలని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి నీటిపారుదల రంగంపై సమీక్ష నిర్వహిస్తున్నందున 22వ ప్యాకేజీ పూర్తి చేసి మెట్ట ప్రాంతమైన ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గం సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. 22 ప్యాకేజ్ లో భాగంగా భూంపల్లి చెరువు పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్, చాకలి లింగం, సంకిలింగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నూతన కమిటీ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నూతన కమిటీని నియమించడం జరిగిందని సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు హాఫీస్, పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్ లు తెలిపారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నూతన కమిటీని ఎన్నుకొని, వారికి నియమ పత్రాలు అందజేశారు. సేవాదళ్ పట్టణ ఉపాధ్యక్షుడిగా ఆలం శంకర్ ప్రధాన కార్యదర్శిగా రామసాని సురేందర్, కార్యదర్శులుగా భూకాల సంతోష్, మాన్యాల శివకుమార్, జాయింట్ కార్యదర్శిగా గులాం మహమ్మద్ దస్తగిరి పాషా లను నియమితులయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సేవాదళ్ నాయకులు మాట్లాడుతూ తమకి అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవాదళ్ సభ్యులుగా తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు జమల్పూరి నర్సోజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, కనకం రాజు, బూడిద శంకర్, రాచర్ల గణేష్, మాయా తిరుపతి రెడ్డి, ఐలయ్య లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-04-2025



# కూకట్‌పల్లి సర్కిళ్లలో భారీ అక్రమనిర్మాణాలు..

- అడ్డుకునేది ఎవరు..?
- ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ అక్రమ నిర్మాణాలు..!
- అక్రమ సెల్లార్ లు అదనపు అంతస్తులు!
- బల్దీ యాఆదాయనికి గండి కొడుతున్న వైనం.. చోద్యం చూస్తున్న అధికారులు!





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది చేతులు తడుపుతూ నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్న అధికారులు స్పందించకపోవడంతో కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధికి తూట్లు పడుతున్నాయి . ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు చేపడుతూ జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడం లేవు. కూకట్ పల్లి డివిజన్లోని మైత్రి నగర్, విజ్ఞాన్పురి కాలనీ , పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్, బాలకృష్ణ నగర్ , రామారావు నగర్, ప్రగతి నగర్ ఆల్విన్ కాలనీ డివిజన్లోని ధరణి నగర్ , ఫేస్ టూ, ఎల్లమ్మ బండ, హైదర్ నగర్ డివిజన్లోని అడ్డగుట్ట ,శ్రీనివాస కాలనీ , వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ , వెంకటేశ్వర్ నగర్ , వడ్డేపల్లి ఎంక్లేవ్ సమీపంలో, మాధవరం కాలనీ, కమలా ప్రసన్న నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధులను సైతం విస్మరించిన దాఖలాలు కూకట్ పల్లి సర్కిల్లో మాత్రమే కనిపిస్తున్నాయి .అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కనపడకపోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కూకట్ పల్లి లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణదారుల వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా వ్యవహారిస్తూ అధికారుల చేతులు తడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . కూకట్ పల్లి లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు విచ్చలవిడి గా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలతో స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న అభివృద్ధి నిరంతరం కుంటు పడుతూ తిరిగి చేపట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు గత రెండు రోజుల నుండి ప్రత్యేక తరగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం వెల్లడించారు. వచ్చే నెల 22వ తేదీ నుండి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కోసం అన్ని సబ్జెక్టుల లెక్చరర్లు కళాశాలకు వచ్చి ఫెయిల్ అయిన సబ్జెక్టులను బోధిస్తున్నారు. అలాగే ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలు అందిస్తున్నారు. ఒకరోజు కళాశాలలో మరో రోజు ఆన్లైన్ లో సైతం శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కాలేజీకి రాని విద్యార్థులు ఆన్లైన్లో తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఎంతమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారో జాబితా తయారుచేసి నా ఆయా సబ్జెక్టుల లెక్చరర్లు దాని ఆధారంగా ప్రత్యేక తరగతులు బోధిస్తున్నారు. ప్రతిరోజు తరగతులకు హాజరై అధ్యాపకులు చెప్పిన విధంగా మంచిగా చదువుకుంటే విద్యార్థులు పాస్ అయ్యే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. అందుకోసం తల్లిదండ్రుల సైతం తమ పిల్లలను స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ తొ పాటు అధ్యాపకులు కోరుతున్నారు.

## ఫెర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్ను ప్రారంభించిన వ్యవసాయ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నూతనంగా ఏర్పాటు చేసిన పందిళ్ళపల్లి రేకు పాయింట్ నందు సిఐఎల్ ఫర్టిలైజర్ కంపెనీకి సంబంధించిన 20:20:0:13, ఫెర్టిలైజర్ 1300 టన్నులు రావడం జరిగింది .దీనిని డిస్ట్రిబ్యూషన్ లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ,మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీలకు సంబంధించిన మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో టెక్నికల్ ఏవో పవన్ కుమార్ ,కంపెనీ సేల్స్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడుకోలు శివారు ప్రాంతంలో కెసిఆర్ నగర్, పీఎస్ఆర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ అభీష్ట అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం స్థానిక శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి వారి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం మహోత్సవం మంగళవారం నాటికి 100వ రోజుకు చేరింది. ప్రతి మంగళవారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న హిందూ బంధువులు అందరూ సకాలంలో ఆలయానికి చేరుకొని సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవంలో పాల్గొని శ్రీ అభీష్ట అభయ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు బిట్ల మమత ,సురేందర్ వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి అందంగా అలంకరించి, ధూప,దీప, నైవేద్యాలు, సమర్పించి, హారతులు ఇచ్చారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నప్రసాద వితరణ దాతకు శాలువా, పూలమాల, జ్ఞాపక తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వపాలని అమ్మవారి ఆశీస్సులు వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ, రాత్రికి భజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు బాసం కాశీనాథ్, నరేష్, శ్రీనివాస్, రవికుమార్ తో పాటు అమ్మవారి భక్తులు, కాలనీవాసులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీతంపేట ఉపాధ్యాయుల ఆదర్శం.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



బడి ఈడు పిల్లలకోసం బడిబాట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే ధ్యేయంగా బడిబాట నిర్వహణపై ప్రభుత్వ ఉత్తర్వులు రానప్పటికి,చింతకాని మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేట ఉపాధ్యాయులు గత వారంరోజులనుండి బడిబాట చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తుల నుండి విశేష స్పందన కనిపించిందని పాఠశాల ఉపాధ్యాయుడు టి.సహదేవ్ అన్నారు.ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు సీతంపేట గ్రామాన్ని చుట్టుముట్టి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి 50 పిల్లలను ప్రైవేటు పాఠశాల లో చదివే పిల్లలను ప్రభుత్వ పాఠశాల సీతంపేట లో చేర్పించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావు,ఉపాధ్యాయురాలు జి.నాగలక్ష్మి ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బోధన్నియోజకవర్గశాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి , రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , ఎమ్మెల్సీ సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బల్మూర్ వెంకట్ , రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పుట్నాక తిరుపతి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## నేడు బిచ్కుందలో బిజెపి పదాధికారుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ బిచ్కుంద మండల కార్యకర్తలకు, రాష్ట్ర, జిల్లా, మండల, స్థాయి పదాధికారులకు రేపు 11 గంటలకు బిచ్కుంద గాంధీచౌక్ అరుణ తార అక్క ఇంటి వద్ద శ్రీ మహాత్మ బసవేశ్వర మహారాజు జయంతి సందర్భంగా వారి జయంతి ఉత్సవ కార్యక్రమంలో బిచ్కుంద మండల ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతు నట్లు బిజెపి బిచ్కుంద మండల అధ్యక్షుడు శెట్టిపల్లి విష్ణు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్ ,కామారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షురాలు అరుణ తార లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.11 గంటల లోపే అందరూ రాగలరు, సమయపాలన పాటించగలరని ఆయన కోరారు.

## శ్రీ భక్త మార్కండేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

### పద్మశాలి సంఘము సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఆలయ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రికను శాసనసభ్యులు మదన్, పద్మశాలి సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానించారు. పద్మశాలి సంఘ సభ్యులు పెద్దలు ఎమ్మెల్యే మదన్ మోహన్, శివ భక్త మార్కండేయ గుడి సంబంధించి సీసీ రోడ్డు నిర్మాణం గురించి దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో సంఘ కుల సభ్యులు, పెద్దలు, పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు సాయికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, గాంధారి మాజీ సర్పంచ్ ముమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తూర్పు రాజులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘని బాబా, నాయకులు లైన్ రమేష్,సంఘవి బాలయ్య గాండ్ల లక్ష్మణ్, బొమ్మని బాలయ్య, ఈశ్వర్ గౌడ్, గడ శంకర్,రామ్ కిషన్ రావు, నీళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు



## బాన్సువాడ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ఆత్మహత్యాయత్నం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యయత్నం చేసిన ఘటన బాన్సువాడ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని ఆర్టీసీ డిపో లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ గంగాధర్ మంగళవారం గడ్డి మందు తాగాడు. అనంతరం డిపోకు చేరుకొని తనకు న్యా యం చేయాలని తోటి సిబ్బందితో మాట్లాడుతుండగా స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే వారు అతడిని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో నాలుగు రోజులుగా తను సెలవులో ఉన్నానని గంగాధర్ తెలిపారు. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోగా సెలవుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంచేస్తున్నారనిమనస్తాపంతో గడ్డి మందుతాగినట్లుసమాచారం.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-04-2025
6

# రూ.50వేలు కొట్టు.. ఇందిరమ్మ ఇల్లు పట్టు..!

- ఇందిరమ్మ ఇల్లు రావాలంటే కనీస లంచం రూ.50 వేలైనా ఇవ్వాల్సిందే !
- ముందు రూ.20వేలు ఇచ్చి, పేరు వచ్చిన తదుపరి మిగిలిన రూపాయలు ఇవ్వాలన్న ఒప్పందం !
- ఈసంఘటన మాత్రమే బయటపడ్డది బయటపడనివి మరెన్నో?

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)








తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామపంచాయతీలో ప్రస్తుత కాంగ్రెస్ నాయకుల దాష్టికం అంతా ఇంత కాదు.. గతంలో కూడా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో లక్షల రూపాయలు దోచుకున్న కాంగ్రెస్ నాయకులు. ఆత్మహత్య ఎందుకు చేసుకోవాడాని ప్రయత్నించావు అని అడగగా, నా వద్ద రూ.20 వేలు లంచం తీసుకొని నాకు ఇల్లు పెట్టలేదని, అందుకే వాటర్ ట్యాంకు ఎక్కి ఆత్మహత్య చేసుకోబోయానని తెలియపరిచాడు. వెలుగుపల్లి గ్రామపంచాయతీ కి నూతన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సుమారుగా 32 ఇండ్లను ఈ గ్రామపంచాయతీకి మంజూరు చేయడం జరిగింది. ఇదే అదునుగా భావించిన కాంగ్రెస్ నాయకులు గత సంవత్సరం నుండే అమాయక ప్రజల నుండి లక్షల రూపాయలను వసూలు చేసే పనిలో పడ్డారు. ముందుగా ఎవరు డబ్బులు ఇస్తే వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని బెదిరిస్తున్నట్టు ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ఇదే గ్రామానికి చెందిన బయ్య కనకయ్య తండ్రి సీనయ్య వద్ద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటే సుమారుగా రూ.50 వేలు లంచం ఇచ్చే ఒప్పందం కుదుర్చుకున్నట్లు బాధితుడు తెలిపాడు. ఇందులో భాగంగానే ముందుగా రూ.20 వేలను వెలుగుపల్లి గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ఫోన్ పే ద్వారా పంపినట్లు వివరించారు. బయ్య కనకయ్య నా వద్ద రూ.20 వేలు మీరు తీసుకుని నాకు ఇల్లు ఎందుకు పెట్టలేదని అడిగినట్లు సమాచారం. అందుకు భిన్నంగా కాంగ్రెస్ నాయకులు నీకు ఇప్పుడు ఇల్లు రాదు రెండో విడతలో వస్తుంది అని బెదిరిస్తున్నారన్నాడు. అందువల్లనే నేను వాటర్ ట్యాంక్ ఎక్కి చనిపోవడానికి నిర్ణయించుకున్నానన్నాడు. తుంగతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి కుమార్ నీకు న్యాయం చేస్తామని సర్ది చెప్పడంతో దిగివచాలని బాధితులు తెలియజేశాడు.

## రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే : లింగాల కమల రాజు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం గా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారని టిఆర్ఎస్ మధుర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఎల్కతుర్తి సభ విజయవంతం పై ప్రెస్ మీట్ నిర్వహించారు. సభ విజయవంతంకు సహకరించిన పార్టీ శ్రేణులకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో విసుగు చెందిన ప్రజలు మరొకసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. 2029లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బానోత్ కొండా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, కాకాని శ్రీనివాస్, గద్దల వెంకటేశ్వర్లు, కనకయ్య, బాబు, అరిగే శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఆయిల్ ట్యాంకర్ పేలి ఇద్దరు మృతి

నైరుతి పాకిస్థాన్ దుమ్ము రోడ్డులో లీకయిన ట్యాంకర్‌కు నిప్పంటుకుని పేలిపోయిన ఘటనలో ఇద్దరు చనిపోగా, 56 మంది గాయపడ్డారు. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. బలూచిస్థాన్ ప్రాంతంలోని నౌష్కీలో అగ్నిమాపక దళం వారు మంటలను ఆర్పుతుండగా ట్యాంకర్ నుండి ఆయిల్ లీకై పేలుడు సంభవించిందని అక్కడి స్థానిక పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్, మరొక వ్యక్తి చనిపోగా, మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక పోలీసులు చికిత్స నిమిత్తం కరాచీలోని ఓ ఆసుపత్రికి తరలించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తి ఖ్వెట్టాలోని సివిల్ హాస్పిటల్‌కు చేరుకుని బాధితులను పరామర్శించారు.

## వరంగల్ రజతోత్సవ సభ సూపర్ సక్సెస్..

ఎమ్మెల్యే కృష్ణా రావు

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారు.

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా...వరంగల్ రజతోత్సవ సభ సూపర్ సక్సెస్ అయ్యిందని.. ఈ సభకు.. గ్రామగ్రామం నుండి ప్రజలందరూ తండోపతండాలుగా తరలి వచ్చారని...దేశ చరిత్రలోనే వరంగల్ బిఆర్ఎస్ సభలాంటి మీటింగ్ ఏనాడు జరుగలేదు అని తెలిపారు. కెసిఆర్ సభ సక్సస్ తట్టుకోలేకనే ఆగమేఘాల మీద కాంగ్రెస్ మంత్రులు ప్రెస్ మీట్ పెట్టారని జనాలు రాలేదు బాహుబలి సెట్టింగ్ అని కాంగ్రెస్ మంత్రులు అంటున్నార సిగ్గు,శరం ఉంటే వరంగల్ కాంగ్రెస్ కార్యకర్తలను అడగండి ఎన్ని లక్షల మంది ప్రజలు వచ్చారో... వారే చెప్తారని హితవు పలికారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసారు. 20 హామీలు కూడా నెరవేర్చనీ కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ను విమర్శిస్తారా...అంటూ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి...రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారు. రేవంత్ సర్కార్ ఎన్ని అబద్ధాలు ఆడినా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేఅని అన్నారు.

## రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ..

ముఖ్య అతిథిగా గోల్డ్ మాన్ కొండా విజయ్..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి




దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా, కె పి హెచ్ బి లోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్ కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు

వర్ధన్నపేట,29ఏప్రిల్,టైమ్స్‌ఆఫ్ వార్త:



వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తూళ్ళ రవి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మల్లెపాక సమ్మయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ.... రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానిం చిందని, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకో వాలని పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగాన్ని జరుగుతున్న ప్రమా దాన్ని వివరించాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ.. కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, సీనియర్ నాయకులు బిర్రు చంద్రయ్య, జక్కి గోపాల్, బిర్రు భాస్కర్, వెంకన్న, శ్రీపాది శీను, మహమ్మద్ జాఫర్, సంపత్ రెడ్డి, గిరగోని యాదగిరి, గుండేటి శివాజీ, బిర్రు సురేష్, బిర్రు రమేష్, పరశరాములు, బిర్రు అరుణ్, ఆరెల్లి నాగరాజు, నూనె హరీష్, పురుగుజ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 11 వ రోజు నల్ల రిబ్బన్‌లు ధరించి మౌన దీక్ష...

ప్రభుత్వం స్పందించి, మేనిఫెస్టో ప్రకారం తక్షణమే రెగ్యులర్ చేయాలి..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం గత పదకొండు రోజులుగా నిరవధిక ధర్నాలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు గత రెండు దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన విద్యా సేవలు అందిస్తూ, విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల అధ్యాపకులను మాత్రమే రెగ్యులర్ చేసి, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను విస్మరించిన దురదృష్టకర అంశాన్ని గుర్తు చేశారు. గతంలో మంత్రులు దుదెల శ్రీధర్ బాబు , సీతక్క, భట్టి విక్రమార్క, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల తరఫున మద్దతు ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పుడు వారు అధికారంలో ఉన్న నేపథ్యంలో మేనిఫెస్టో హామీని అమలు చేయాలని, తగిన న్యాయం కల్పించాలని కోరుతున్నారు. జేఎన్ టి యూ హైదరాబాద్‌లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రభుత్వం గత 11 రోజులుగా మా ధర్నాపై మౌనంగా ఉండి స్పందించకపోవడం వల్ల, నిరసనగా మౌన దీక్ష చేశారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రభుత్వం వెంటనే స్పందించి, మేనిఫెస్టో ప్రకారం తక్షణమే రెగ్యులర్ చేయాలని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని సురేష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

మియాపూర్ సత్యభారతి కన్వెన్షన్‌లో ఉప్పల చంద్రశేఖర్ శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం, వారి కుమార్తె అక్షిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి,అక్షితను ఆశీర్వదించారు.

## మొక్కజొన్న పంట దగ్ధం..

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన అల్లిక లక్ష్మీనారాయణ అనే రైతుకు చెందిన సుమారు 30 కింటాల మొక్కజొన్న కంకుల కుప్ప మంగళవారం అనుమానస్పదంగా అగ్నికి ఆహుతి అయినది. తన పంటకు కావాలనే ఉద్దేశపూర్వకంగా ఒక వ్యక్తి నిప్పు పెట్టాడు అని అతనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని రైతు అల్లిక లక్ష్మీనారాయణ తెలిపాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా అగ్నికి అహుతి కావడంతో రైతు కన్నీరు పర్వతమవుతున్నాడు.

## కరెంట్ షాక్‌తో పూర్తిగా కాలిపోయిన వరి కోత మిషన్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగిలి వరికోత మిషన్ పూర్తిగా కాలిపోయిన సంఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. పక్క రైతులు తెలిపిన వివరాల ప్రకారం రచ్చ సోమయ్య అనే రైతు బోయిన కలింగం కు చెందిన వరి కోత మిషన్ తో పంట కోయిస్తున్నాడు. పొలంలో వేలాడుతున్న కరెంటు తీగలను డ్రైవర్ గమనించకుండా నడిపించడంతో విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తమై మంటలనుంచి తప్పించుకున్నాడు. విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
30-04-2025


# బిజెపి నియంతృత్వ పోకడలతో రాజ్యాంగానికి ప్రమాదం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిబట్ల

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశంలో, రాష్ట్రంలో నిరుపేదలకు, న్యాయం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. ఆదిబట్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని బాల్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళపల్లి పటేల్ గూడ, కొంగరకలాన్ గ్రామాలలో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మున్సిపల్ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. భారతదేశానికి స్వతంత్ర ఫలాలు అందించిన కాంగ్రెస్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణకు శం ఖం పూరించిందన్నారు.బిజెపి నియంతృత్వ పోకడలతో రాజ్యాంగానికి లౌకిక వాదానికి ప్రమాదము ఏర్పడిందన్నారు.

### రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు మాట్లాడుతూ..

రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాల రాస్తున్నదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నదని ఆ నేపథ్యంలోనే యువనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ.సి. శేఖర్ గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, భూపతిగళ్ళ మహిపాల్,కొత్త కుర్మ శివ కుమార్,లక్కరాజు ప్రశాంత్, ఎన్ను భరత్ రెడ్డి, మదుపు సాయి తేజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఆంగ్ల విభాగంలో గద్దల ప్రేమ్ కుమార్‌కు డాక్టరేట్

హనుమకొండ,29ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పరిశోధకులు గద్దల ప్రేమ్ కుమార్ డాక్టరేట్ సాధించాడు. మల్టీ కల్చరలిజం ఇన్ నీల్ బిసుందత్ ఫిక్షన్ అనే అంశంపై చేసిన వివరణాత్మక పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ ఎం.ప్రభాకర్ పర్యవేక్షణలో గద్దల ప్రేమ్ కుమార్ పరిశోధన పూర్తి చేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లలో పలు పరిశోధన పత్రాలను సమర్పించారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ కు చెందిన గద్దల ప్రేమ్ కుమార్ సీకేఎం కాలేజీలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన గద్దల ప్రేమ్ కుమార్ ను యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సహుద్యోగులు అభినందనలు తెలిపారు.

# సైనిక బలగాలకు సంపూర్ణ స్వేచ్ఛ

(మొదటి పేజీ తరువాయి)..



భారత్ నుంచి అత్యంత కఠిన ప్రతీకార చర్య ఉంటుందనే ఆశలు కలిగించాయి. గతంలో 2016లో ఉరిలో జవాన్లపై ఉగ్ర దాడి తరువాత పాకిస్తాన్ లోపల లక్షిత దాడులను, పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది హత్యల తరువాత బాలాకోట్‌లో వైమానిక దాడిని మోడీ ప్రభుత్వం నిర్వహించింది. పహల్గాంలో ఉగ్ర దాడి దరిమిలా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ లక్షంగా తీవ్ర చర్యలు తీసుకున్నది. వాటిలో భాగంగా పాక్‌తో సింధు జలాల ఒప్పందం అమలును ప్రభుత్వం నిలిపివేసింది.

## హెూమ్ శాఖ కార్యదర్శి అధ్యక్షతన భేటీ

కేంద్ర హెూమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మంగళవారం ఉన్నత స్థాయి భద్రత సమావేశానికి సారథ్యం వహించారని, మూడు పారామిలిటరీ దళాల అధిపతులు, మరి రెండు భద్రత సంస్థల సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారని అధికార వర్గాలు తెలియజేశాయి. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులతో సహా 26 మందిని బలిగొన్న ఉగ్ర దాడి నేపథ్యంలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాల నడుమ ఈ సమావేశం జరిగింది. సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్) డైరెక్టర్ జనరల్ (డిజి) దల్జీత్ సింగ్ చౌదరి, జాతీయ భద్రత గార్డ్ (ఎన్‌ఎస్‌జి) డిజి బ్రిఘు శ్రీనివాసన్, అస్సాం రైఫిల్స్ డిజి లెఫ్టినెంట్ జనరల్ వికాస్ లఖేరా సమావేశానికి హాజరైనట్లు ఆ వర్గాలు తెలిపాయి. సశస్త్ర సీమా బల్ (ఎస్‌ఎస్‌బి) అదనపు డిజి అనుపమా నీలేకర్ చంద్ర కూడా సమావేశానికి హాజరైనవారిలో ఉన్నారు. అయితే, సమావేశంలో ఏమి చర్చించారో వెంటనే తెలియరాలేదు.

# మంత్రి ఆదేశాలతో కదిలిన రెవిన్యూ యంత్రాంగం...





- ఎట్టకేలకు సర్వే ప్రారంభించిన అధికారులు...
- ప్రభుత్వ, పట్టా భూములు కబ్జాకు గురయ్యాయని ఆరోపణలతో సర్వే...
- సమాచారం లేకుండా సర్వే ఎలా చేస్తారని రైతు నిరసన...
- మధ్యలోనే వెనుదిరిగిన సర్వే అధికారులు...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

పట్టా భూములతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని,సర్వే చేపడితే కొందరు అధికారుల ప్రోత్సాహంతో ఈ కబ్జా పర్వం కొనసాగిందని ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన కరుటూరి రామాంజనేయచౌదరి ఆరోపిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదులు చేశారు.ఈమేరకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందించి దీనిపై సమగ్ర సర్వే చేపట్టి నివేదికలు అందజేయాలని 2024ఆగస్ట్ నెలలో బోధన్ సబ్ కలెక్టర్, జిల్లా సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో మంగళవారం బోధన్ డివిజన్ ఏడి, ఎడపల్లి మండల సర్వేయర్ లు సర్వే చేపట్టగా సదరు రైతులు సర్వేను అడ్డుకొన్నారు. తమకు సమాచారం లేకుండా తమ భూముల్లో సర్వే ఎలా చేపడతారని ముందుగా సమాచారం కోసం నోటీసులు ఇచ్చిన అనంతరం సర్వే చేపట్టాలని బీష్మించుకొని ఎండలోనే నిరసన వ్యక్తం చేశారు.తమ భూముల్లో సర్వేకు ఎవరు అనుమతులు ఇచ్చారని అధికారులను సదరు రైతులు ప్రశ్నించగా సర్వే పూర్తవకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా పిర్యాదుదారుడు కరుటూరి రామాంజనేయ చౌదరి మాట్లాడుతూ... ఎడపల్లి మండలంలోని జమ్లం రెవిన్యూ శివారులో సర్వే నెంబరు 227నుండి 232 లతో పాటు 234, 161,162, 30/1, 30/2, 30/3, 30/4లలో తమకు సంబందించిన 32 ఎకరాల వ్యవసాయ భూములతో పాటు 37ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసారని, దీనిపై న్యాయ పోరాటం చేస్తున్నానని అన్నారు.ఇదే విషయమై 2024 ఆగస్ట్ లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు పిర్యాదు చేయడం జరిగిందని దీంతో మంత్రి జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదికలు అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు కదిలారని అన్నారు.అయితే సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైతులు మాత్రం తాము ఎలాంటి భూములు కబ్జా చేయలేదని ఇవి గత 50 సంవత్సరాలకు పైగా తాము వ్యవసాయం చేసుకొంటూ బతుకుతున్నామని అన్నారు.అయితే సర్వేకు తాము వ్యతిరేకం కాదని,సర్వే నిర్వహించే ముందు అధికారులు తమకు సమాచారం ఇవ్వలేదని దీంతో సర్వే ఎలా చేపడుతారని పంట భూముల్లో కూచోని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఆరోపణలు చేస్తున్న వ్యక్తికి ఈ భూములకు ఎలాంటి సంబంధం లేదని, కబ్జా చేసారంటూ ఇబ్బందులపాలు చేస్తున్నారని రైతు కరుటూరి వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు.

# దేశచరిత్రలోనే అతిపెద్ద తప్పిదం

(మొదటి పేజీ తరువాయి)..

ఈ బోర్డు ఏర్పాటైంది' అని అన్నారు. తుమ్మిడిహెట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్డీఎస్ఏ చెప్పిందని వ్యాఖ్యానించారు. ' మేడిగడ్డ ప్రతిపాద నను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సర్వే పట్టించుకోకపోవడంతో నష్టతీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై బీఆర్ఎస్ ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలిభాగంలో నీళ్లు భూమి లోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి కనీసం భూసార పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ ఉందని ఎన్డీఎస్ఏ నివేదిక చెబుతున్నది. నిర్మాణం ప్రారంభించిన ఆరు నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని కేసీఆర్ ఏర్పాటు చేసిన ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు

# పవన్ కళ్యాణ్ రాజకీయాలు బంద్ చేసి సినిమా తీసుకో..

(మొదటి పేజీ తరువాయి)..

పాల్గొన్న ఉగ్రవాదులను, ఉగ్రవాదానికి ప్రేరేపించిన వారి వివరాలను భారత దేశ ప్రజలకు నేటికీ తెల్పలేదని, ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికే మీరు వివరాలను దేశ ప్రజలకు తెలపాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 23న జమ్ము కాశ్మీర్ పైల్గావ్ బైసారం మైదానంలో భారత దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 2000 మంది పర్యటకులు సెద తీర్చుకుంటున్న సందర్భంగా భారతదేశ సరిహద్దులు దాటి ఉగ్రవాదులు ఎలా చేరుకొని చేసిన కాల్పుల్లో 27 మంది పర్యటకు మృతి చెందటం, నరేంద్ర ప్రయాణికులు గాయాలపాలైనప్పటికీ వారిని పరామర్శించేందుకు దేశ ప్రధాని వెళ్లకుండా బీహార్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సంగతి పవన్ కళ్యాణ్‌కు తెలియదా అని ఎంపీ ప్రశ్నించారు. ఎప్పుడు ఏ సంఘటన కాశ్మీర్లో చోటు చేసుకున్న ఆ సంఘటనను భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా హిందూ ముస్లింల మధ్య మత కలహాలను సృష్టించేందుకు ముమ్మరంగా కృషిచేస్తుందే తప్ప పాకిస్తాన్ గడ్డపై పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల సభ్యుల పై తీసుకున్న కఠిన చర్యలను దేశ సరిహద్దులను రక్షించే త్రివిధ సైనిక దళాలు, ప్యార మిలిటరీ దళాలు, నేషనల్ సెక్యూరిటీ పరగాలతో పాటు అక్కడి పోలీసులు,పవన్ కళ్యాణ్ వివరించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తో జతకట్టిన మీ పార్టీ మెజార్టీ ముస్లింల మద్దతు పొంది రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ముందు మీరు మీ మీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి మీ రాజకీయ తంతా లౌకికవాదమా, మతతత్వ వదిన మీ రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన మరో మారు డిమాండ్ చేశారు. ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రదాడి జరగకుండా అనుక్షణం కంటికి రెప్పలా జమ్ము కాశ్మీర్ ను కాపాడే సైనిక దళాలు, ఇతర సంస్థలు, జమ్ము కాశ్మీర్ గవర్నర్ పరిధిలో ఉన్న పోలీసులు సమర్థవంతంగా స్పందించకపోవడంతో సునాయాసంగా ఉగ్రవాదులు దాడి చేసి తప్పించుకోగలిగారని ఎంపీ అన్నారు. కాపుల సంఘటన జరిగిన అనంతరం గంటల తరబడి ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడంతో అనేకమంది గాయపడ్డ ప్రయాణికులను జమ్ము కాశ్మీర్ యువకులు రక్షించుకోగలిగారని ఆయన వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా ఆ సంఘటన వివరాలను దేశ ప్రజలకు తెలపకుండా, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారతీయ జనతా పార్టీ ఎన్‌డిఏ కూటమి హిందూ ముస్లింల పేరిట దేశవ్యాప్తంగా మత కలహాలు సృష్టించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్న విషయం పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని హితవు పలికారు. భారతదేశంలో పుట్టి భారత దేశంలో ఉంటున్న కొందరు నాయకులు పాకిస్తాన్ కు మద్దతు పలకడం అంటే అటువంటివారు పాకిస్తాన్ కు వెళ్లిపోవాలని ఇస్తున్న సందేశం ఇరు రాష్ట్రంలో మత కలహాలకు దారి తీయదా అని ఎంపీ, పవన్ కళ్యాణ్ కు చురకలు అంటించారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్న ఆర్ఎస్ఎస్ కు దేశభక్తి కన్నా అధికారవాంచ మిన్న అని, దేశంలోని రాజ్యాంగ సంస్థలను దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను అడగడమే గాక మతాలు కులాల మధ్య ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న నిఘా, రక్షక దళాలు, కాల్పుల సంఘటన జరిగి ఆరు రోజులు జరిగిపోయినప్పటికీ ఇంతవరకు ఉగ్రవాదుల పుష్కరముతా ఎలా జమ్ము కాశ్మీర్లో పాకిస్తాన్ నుండి వచ్చి చొరబడి 26 మంది పర్యటకులపై కాల్పులు జరిపిన సంఘటన వివరాలను భారత సర్కార్ ఎందుకు దేశ ప్రజల ముందు ఉంచడం లేదని ఎంపీ డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక దేశ రక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి అమీషా, సహాయ మంత్రితో పాటు జమ్ము కాశ్మీర్ లెఫ్ట్ నెట్ గవర్నర్ వివరించలేక, ప్రతి విషయాన్ని కాంగ్రెస్ పార్టీపై నెట్టివేయడం మత కలహాలు సృష్టించడం భారతీయ జనతా పార్టీ నైజంగా మారిందన్నారు. దేశానికి ముప్పు వాటిల్లిన సందర్భాల్లో నాడు ఇందిరా గాంధీ పాకిస్తాన్ పై దాడులు చేసి రెండు ముక్కలుగా విభజించిన విషయం భారతదేశ ప్రజలు మరువలేదని శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. గత పది సంవత్సరాల పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ప్రతిసారి పాకిస్తాన్ అనే అక్షరాలను అడ్డుపెట్టుకొని మోడీ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని, నీ నాటకాలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని చేపల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. జమ్ము కాశ్మీర్లో 370 నీ తొలగించి శాంతి భద్రతలను సమర్థవంతంగా ఎదుర్కోవడం జరిగిందని చెప్పుకున్న భారతీయ జనతా పార్టీ వారి పాలనలో చోటు చేసుకున్న ఉగ్రవాద నరమేధాలపై భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఇప్పటికైనా దేశ ప్రజలకు వివరించి సమాధానం చెప్పకపోతే ఈ సంఘటనల వెనుక బిజెపి మతలబు ఉందని కాంగ్రెస్ పార్టీతో పాటు దేశ ప్రజలు భావించాల్సి ఉంటుందని కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశంలో నెలకొని ఉన్న పరిస్థితులపై మీరు, మీ మద్దతుతో కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి నాయకులు దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని పవన్ కళ్యాణ్ కు హితవు పలికారు.



- కాంగ్రెస్ ఐడియాలోజీతో బూత్ స్థాయి నుండి కాంగ్రెస్‌ను బలోపేతం చేయండి
- కేవలం పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలి
- భువనగిరి ఎంపీ చానల్ కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేల పిలుపు

దేశ నాయకుడు రాహుల్ గాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడతాయని పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్లు, డాక్టర్ అనిల్, శ్రీమతి ధన్వంతి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల శామ్యూల్, కార్పొరేషన్ చైర్మన్, బండ్లు శోభారాణి, నాయకులు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలను కాపాడుకోవాల్సిన సమ్మె ఆసన్నమైందని మొత్తం తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ కలిగిన కేడర్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు చేయాలన్న ఆకాంక్ష రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ దిశా నిర్దేశం చేస్తున్నారని వారు అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కష్టపడి పనిచేసే వారిని పదులిచ్చే ప్రోత్సహించాలని మొత్తం కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీ నాయకత్వం గుర్తించాలని తెలిపారు. దేశ యువ నాయకుడు రాహుల్ గాంధీని భవిష్యత్తులో దేశ ప్రధాని చేయాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు నాయకుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని వారున్నారు. అధికారులకు వచ్చిన నాయకులు వైభాగాలు అనుభవించడమే గాక పార్టీ కోసం త్యాగాలు చేయడం నేర్చుకోవాలని ఈతో పలికారు. భారతీయ జనతా పార్టీ మతం పేరిట సమాజాన్ని చీల్చాలని చూస్తుంది, ఎందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ గేటుగా జవాబు ఇవ్వకపోతే దుష్పరిణామాలు ఏర్పడే ప్రమాదం ఉందని వక్తలు గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడినాటి నుండి నాయకులు కార్యకర్తలు మధ్య గ్యాప్ ఏర్పడదని అటువంటి గ్యాప్ పూర్తి చేసేందుకు బాధ్యతగల నాయకులు అప్రబత్తంగా కార్యకర్తలతో మమేకమవుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కార్యకర్తలు నాయకులు భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. అయితే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు గాందేయవాది మీనాక్షి నటరాజ ఆశయాలను సాధించుకునేందుకు పార్టీ నాయకత్వం కృషి చేయాలని, అభ్యర్థులను గెలిపించుకునేందుకు గ్రామ శాఖ మండల శాఖ బ్లాక్ శాఖ జిల్లా స్థాయిలో వాటిని బలవంతం చేసేందుకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున అబ్జర్వర్లను నియమించడం జరిగింది. వారు పార్టీ క్యాడర్ తో మమేకమౌతో పార్టీ ఒకటి పంది నిర్మాణం చేయాలని వక్తలు కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఐదు నియోజకవర్గాల నుండి మహిళా నాయకులు, జిల్లా మండల బ్లాక్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సింధూ నది మానవ సరోవరం సరస్సు సమీపంలోని సియాకబాగ్ ప్రవాహంలో అనేక నదులుకుండా ఉద్భవించిన సింధూ నది భారతదేశం ద్వారా పాకిస్తాన్ గుండా ప్రవహిస్తూ ఆఫ్ఘనిస్తాన్ లను పంచుకుంటూ అరేబియా సముద్రంలో కలుస్తున్న విషయం ముందు మీరు మద్దతు పలుకుతున్న ప్రభుత్వంతో ప్రశ్నించింది ప్రశ్నించమని హితోపలికారు.